# ఘనంగా మైసమ్మ తల్లి బోనాలు



పూడూరు, ఆగస్టు 12 : పూడూరు మండల పరిధిలోని మేడిపల్లి కలాన్ గ్రామంలో ఘనంగా మైసమ్మ తల్లి బోనాల పండుగ నిర్వహించారు. మహిళలు డప్పు వాయిద్యాలతో, పోతురాజుల నృత్యాలతో యువకుల ఆటపాటలతో బోనాలను వీధుల గుండా ఆలయం వద్దకు తీసుకు వెళ్లారు. గ్రామంలోని ప్రజలతో పాటు పాడిపంట పశువులు చల్లంగా ఉండాలని అమ్మవారిని కోరుకుని నైవేద్యాలు సమర్పించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు

# ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలి



సునీతను సన్మానించిన ఉపాధ్యాయులు.

బొంరాస్‌పేట, ఆగస్టు 12 : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని అప్పుడే సమాజంలో గౌరవం, గుర్తింపు లభిస్తుందని బొంరాస్‌పేట ఉన్నత పాఠశాల జీహెచ్‌ఎం హరిలాల్ అన్నారు. గాజులకుంట తండా పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేసి పదోన్నతిపై వెళ్లిన సునీతను సోమవారం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, తండా ప్రజలు సన్మానించారు. ఈ సందర్భంగా హరిలాల్ మాట్లాడుతూ మంచి సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్, ఉపాధ్యాయులు బాకారం మల్లయ్య, అనిల్, కాశీపతి, గోపాల్, చంద్రశేఖర్, అలీమొద్దీన్, శశిధర్, సీఆర్‌పీ సోమ్లా, తండా ప్రజలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి




మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేశ్ కుమార్

పెద్దేముల్: ఆగస్టు 12: స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ గ్రామపంచాయతీలను బీజేపీ కైవసం చేసుకునేలా ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పని చేయాలి అని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేశ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని నర్సాపూర్ గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు హరీశ్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు యాలాల మండలం మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా, జిల్లా కార్యవర్గ సభ్యులు సందీప్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ వీరు శివాజీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం.. ఒకరికి తీవ్రగాయాలు

మర్పల్లి, ఆగస్టు 12 : విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఓ వ్యక్తికి కరెంటు షాక్ తగిలి దవాఖానలో చికిత్స పొందుతున్న ఘటన సోమవారం మండలంలోని బూచన్‌పల్లిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మూలమాడి పాండు తన పొలం వద్ద విద్యుత్ తీగలు తెగి పడటంతో తీగలు సరి చేసేందుకు లైన్ మెన్ కు ఫోన్ చేసి ఎల్సీ ఇప్పించుకున్నాడు. తీగలు సరి చేస్తున్న సమయంలో విద్యుత్ సరఫరా అయ్యి పాండుకు విద్యుత్ షాక్ తగిలి తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు మర్పల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించి అక్కడ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు తెలిపారు.

# ఉన్నత స్థాయిలో ఉన్న వారంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నవారే

## చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

పూడూరు, ఆగస్టు 12 : దేశంలో అనేక రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉన్న వారంతా అప్పట్లో ప్రభుత్వం పాఠశాలల్లో చదువుకున్న వారేనని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పూడూరు మండల పరిధి మేడిపల్లి కలాన్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి మౌలిక వసతులపై పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువు కున్నారని గుర్తు చేశారు. వారే నేడు దేశంలో రాజకీయంగా, ఉన్నత ఉద్యోగాలలో కొనసాగుతున్నారని పేర్కొన్నారు. మేడిపల్లి కలాన్ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో చక్కటి విద్యా బోధనతో పాటు పాఠశాల వాతావరణం ఆహ్లాదకరంగా ఉందని పేర్కొన్నారు. ఇక్కడ పనిచేసిన ఉపాధ్యాయుల కృషితో గ్రామస్తుల సహకారంతో పాఠశాలలో విద్యార్థులు చక్కగా చదువు కుంటున్నారన్నారు. ఈ పాఠశాలను ఆదర్శంగా తీసుకొని జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఇలాగే చదువులు కొనసాగేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఎంపీ నిధుల నుంచి పాఠశాల అభివృద్ధికి కేటాయిస్తానని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి పిల్లల తల్లిదండ్రులు స్థానికంగా చదివిస్తూ పాఠశాల అభివృద్ధి పై దృష్టి పెడితే ప్రైవేటు పాఠశాలలకు స్వస్తి పలకాల్సిందేనని పేర్కొన్నారు. చక్కటి విద్యా బోధనతో విద్యార్థులను ఉన్నతులుగా తయారు చేస్తున్న ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మిట్ట పరమేశ్వర్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు రాఘవేందర్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు రవీందర్, కృష్ణాచారి, వెంకటయ్య, శ్రీశైలం, రాఘ వేందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్, ఖాజా మొహీ నొద్దీన్, విఠల్, పాఠశాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**కులకచర్ల:** కులకచర్ల మండలానికి వచ్చిన చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని కులకచర్ల గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న అకాడమిక్ ఇన్‌స్పెక్టర్ ఉపాధ్యాయులు కలిసి వారి సమస్యలతో కూడిన వినతి పత్రం ను సమర్పించారు. గిరిజన ఆశ్రమ పాఠశాల అకాడమిక్ ఇన్‌స్పెక్టర్ ఉపాధ్యాయులు చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నామని తమ వేతనాలను ఇదే శాఖలో పని చేస్తున్న సీఆర్పీలతో సమానంగా వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలోఅ కాడమిక్ ఇన్‌స్పెక్టర్ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేందర్ నాయ క్, వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, ఉపాధ్యాయులు నర్సింహులు, రాజు, రాములు, పెంటయ్య పాల్గొన్నారు.

### దరఖాస్తులకు ఆహ్వానం

బొంరాస్‌పేట, ఆగస్టు 12 : బొంరాస్‌పేట, దుద్యాల మండలాల్లోని ప్రభుత్వ ఉన్నత, యూపీఎస్‌లలో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు ఆయా మండలాల్లోని ఎంఆర్‌సీ కార్యాలయాలలో 14వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని ఎంఈవో రాంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బొంరాస్‌పేట మండలానికి 10, దుద్యాల మండలానికి 12 ఇన్‌స్ట్రక్టర్ పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసిందని, డిగ్రీతో పాటు బీఈడి, పండిత్ శిక్షణ గల అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు.

### ఎరువుల దుకాణానికి నోటీసులు

తాండూరు రూరల్, ఆగస్టు 12: తాండూరు మండలం గౌతపూర్ గ్రామంలోని శ్రీ ధనలక్ష్మి ఫర్టిలైజర్ దుకాణానికి వ్యవసాయ అధికారులు నోటీసులు జారీ చేశారు. యూరియా అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఫిర్యాదు మేరకు వ్యవసాయ అధికారి రజిత తనిఖీ చేశారు. ఎమ్మార్పీ ధరకంటే ఎక్కువగా ఇస్తున్నారని మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి ఫిర్యాదు చేశారు.

### బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శులకు సన్మానం

ధారూరు, ఆగస్టు 12: మండల పరిధిలోని మోమిన్ కలాన్, నాగారం, అల్లి పూర్, రుద్రారం, హరిదాస్ పల్లి గ్రామాల పంచాయతీ కార్యదర్శులు గత బదిలీలలో ఇతర మండలాలకు బదిలీపై వెళ్లిన సందర్భంగా సోమవారం తోటి కార్యదర్శులు మండల అధికారులతో కలిసి ఘనంగా సన్మా నం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీ అనేది సర్వసాధారణమని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగి ఎక్కడ పనిచేసినా అక్కడ మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నర్సింలు, ఎంపీ ఓ షఫీ ఉల్లా, ఏపీఓ సురేశ్‌కుమా ర్, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెం ట్లు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

# ప్రజావాణికి ఆరు ఫిర్యాదులు




బషీరాబాద్, ఆగస్టు 12: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఆరు ఫిర్యాదులు వచ్చినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి గాలి యాదయ్య తెలిపారు. ఆరు ఫిర్యాదులు కూడా విద్యుత్ శాఖ సంబంధించినదిగా పేర్కొన్నారు. ప్రజావాణిలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా భూ సదస్సు కరపత్రాలు విడుదల



దోమ, ఆగస్టు 12: పేదలందరికీ కొత్త పట్టా పాసుబుక్కులు ఇవ్వాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొడంగల్ పట్టణంలో మంగళవారం రెడ్డి బసిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించబోయే జిల్లా భూ సదస్సును విజయవంతం చేయాలని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర జిల్లా భూ సదస్సు కర పత్రాలను మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు సత్తయ్య కార్యదర్శి , రఘూరామ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ అసైన్డ్,అటవీ భూములలో సాగులో ఉన్న పేద ప్రజలకు పట్టా దారు పాస్ బుక్కులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్, కృష్ణ మొగులయ్య, దిర్సంపల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఎస్పీ నారాయణ రెడ్డిని కలిసిన ఎస్ఐ అరుణ్‌కుమార్

వికారాబాద్, ఆగస్టు 12: నవాబుపేట పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో గా బాధ్యతలు తీసుకున్న ఎస్ఐ అరుణ్ కుమార్ సోమవారం వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డిని ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

# పారిశుధ్యం...అస్తవ్యస్తం



మర్పల్లి, ఆగస్టు 12: మండలంలోని పట్లూర్ ప్రాథమిక పాఠశాల మెయిన్ గేట్ పక్కన, పాఠశాల గది వెనుకాల పిచ్చి మొక్కలు పెరిగి అస్తవ్యస్తంగా తయారైందని గ్రామస్తులు తెలిపారు. మందుబాబులు మద్యం తాగి బాటిళ్లు అక్కడే పడవేస్తున్నారని, పాఠశాల వెనుక కలుపు మొక్కలు పెరగడంతో విష పురుగులు వచ్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాకాలం సందర్భంగా దోమలు ఎక్కువై విద్యార్థులు వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని సంబంధిత అధికారులు స్పందించి పారిశుధ్య పనులు చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# లాజిస్టిక్ కార్గో సేవలు ప్రారంభం



దోమ, ఆగస్టు 12: టీజీఎస్‌ఆర్‌టీసీ లాజిస్టిక్ కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల టీజీఎస్‌ఆర్‌టీసీ లాజిస్టిక్ కార్గో మార్కెటింగ్ ఇన్‌చార్జి రవీందర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని దాదాపూర్ గ్రామంలో లాజిస్టిక్ కార్గో సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాల నుంచి పల్లెల్లోకి లాజిస్టిక్ కార్గో సేవలు అందించడానికి ఆర్‌టీసీ ప్రత్యేక కృషి చేస్తున్నదన్నారు.ఈ కార్యక్రమంలో పరిగి డిపో కార్గో సేల్స్ టీమ్ ప్రతినిధి విశ్వనాథ్‌గౌడ్, వికారాబాద్, తాండూరు డిపోల ప్రతినిధులు చంద్రయ్య, భానుప్రసాద్, గ్రామ కార్గో లాజిస్టిక్ కేంద్రం ఏజెంట్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కృష్ణముదిరాజ్, ఉప సర్పంచ్ గఫార్, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు గురు చరణ్‌దాస్, కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్, రాములుగౌడ్, మహమ్మద్, జస్వంత్, శ్రీను పాల్గొన్నారు.

# విద్యా వలంటీర్ల దాతకు సన్మానం



పూడూరు ఆగస్టు 12 : మండల పరిధిలోని కడ్మూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరిపడే ప్రభుత్వ ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన జరగడం లేదు. దీంతో కడ్మూర్ గ్రామానికి చెందిన రాములు విద్యా వలంటీర్లను సమకూర్చారు. ఈ సందర్భంగా సోమవారం ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోజస్, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామ చంద్రయ్య, ఉపాధ్యాయులు రాంప్రసాద్, నాగేశ్, మధు, సంపత్, అనూష, పాఠశాల చైర్మన్ లక్ష్మి, వెంకట్ స్వామి గౌడ్, సయ్యద్ గౌస్, మల్లేశం, అఫ్జల్, పోచయ్య ఉన్నారు.

# ఉపాధ్యాయుల హెల్త్ కార్డుల కోసం కృషి

బషీరాబాద్, ఆగస్టు 12: ఉపాధ్యాయులందరికీ హెల్త్ కార్డుల మంజూరుకు కృషి చేస్తామని పీఆర్టీయూ టీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 317 జీవో బాధితులకు తగు న్యాయం చేస్తామన్నారు. మండల అధ్యక్షుడు, గౌరవ అధ్యక్షుడు నరసింహా రెడ్డి, రవి కాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి రావలసిన నాలుగు డీఏలను వెంటనే మంజూరు చేసే విధంగా ప్రభుత్వాన్ని కోరుతామన్నారు. పీఆర్సీ వెంటనే ప్రకటించి, ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలను మంజూరయ్యే విధంగా రాష్ట్ర శాఖకు తెలిపి ప్రభుత్వం ద్వారా ఉపాధ్యాయులకు ఇప్పిస్తామ న్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సంతోశ్ రాష్ట్ర సభ్యులు ఈశ్వర్ గౌడ్, నాగరాజు, సాజిదా బేగం, శ్రీధర్ రెడ్డి, మం డల సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, రవికు మార్, మౌలానా, బిక్షపతి, భీమప్ప, ఎల్ల ప్ప, రవీందర్, నాగరాజు, ముస్తఫా, పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME & DOB**

I, ABDUL KHADEER S/o. ABDUL RAHIM R/o. H.No. 1-7-74, Indira Nagar, Tandur, Tandur Mandal, Vikarabad Dist., T.S. In my Passport my name mentioned as ANWAR ABDUL KHADEER, in my Aadhar Card my name ABDUL KHADEER. Both the names belongs to one and the same Person and I was changed my name as ANWAR ABDUL KHADEER instead of ABDUL KHADEER and my DOB 15.01.1970 instead of 01.01.1975.

**PLOT FOR SALE**

★ కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326218

**FARM PLOTS SALE**

★ యాచారం సాగర్ హైవే గజం: 4,999/- ఫ్రూట్ ప్లాంటేషన్‌తో ఫార్మాసిటీ, RRRకి దగ్గరలో & బాలానగర్ జడ్చర్ల బెంగుళూరు హైవేకి గజం: 3,999/- శ్రీగంధం చెట్లతో, స్పాట్ రిజి|| 7780483434.
NT-332574

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT: CHEVELLA**
**O.S.No. 380 Of 2021**

Between:
Laytha @ Byagari Rajashekharam and another ... Plaintiffs
AND
Laytha @ Byagari Srinivas and others ... Defendants

**Advertisement**

This is to inform the General Public that Laytha @ Byagari Rajashekaram S/o Chandraiah, Aged about 38 years, Occ: Reporter, R/o H.No.9-2-69/A, SVBS Colony, Bandlaguda, Jagir, Gandipet Mandal, Hyd-500 086, by the orders at Hon'ble Junior Civil Judge, Chevella, in O.S. No. 380 of 2021 claim is maintainable. This is the subject matter of the suit.

**11.** Byagari Karan, S/o late Byagari Venkataiah, Age 19 years, Occ : Agril., R/o Ahmed Commercial Complex, No.8-3-944/12/4, Ameerpet, Hyderabad.
**14.** Arif Bin Ali Sadi, S/o Ali Bin Salam Sadi, Aged about 49 years; Occ : Business, R/o H.No.18-10-38/2, Barkas, Hyderabad.
**15**. Mohammed Jameel, S/o Mohammed Hussain, Aged about 44 years, Occ: Business, R/o H.No.18-1-423/1/38, N.Phool Bagh, Chandrayangutta, Hyd, 16. Syed Kareemuddin, S/o Syed Rafiuddin, Aged about 38 years, Occ : Business, R/o H.No.18-1-423/1/38, N.Phool Bagh, Chandrayangutta, Hyderabad.
**17.** Syed Badar Mohiuddin, S/o late Syed Khaja Mohiuddin, Aged about 68 years, R/o Riyadh, Saudi Arabia.
**18.** Tasneem Mustafa Khan, D/o Late Mohd. Mustafa Khan, Aged about 67 years, Occ: Housewife, R/o Riyadh, Saudi Arabia.
**19.** Mohammed Ismail, S/o late Md.Miskeen Saheb, Aged about 86 years, Occ: Pensioner, R/o Nizam Colony, Towlichoki, Hyderabad.
**20.** S.Q. Hussain, S/o S.T.Hussain, Aged about 67 years, Occ : Business, R/o Flat No.305, Moghal Masqat, A.C.Guards, Hyderabad.
**21.** Smt.Tasneem Mustafa Khan, D/o Mohammed Mustafa Khan, Aged about 67 years, Occ : Housewife, R/o Riyadh, Saudi Arabia.
**23.** Mohammed Azeem Ansari, S/o Mohammed Ayub Ansari, Aged 65 years, Occ: Business, R/o No.201, 2nd Floor, Crescent Towers, Masab Tank, Hyderabad.
**24.** P.Venkateshwar Rao, S/o Veera Bhadra Rao, Aged about 62 years, Occ: Business, R/o H.No.46/B, Vengal Rao Nagar, Opposite to Government School, Hyderabad.

An approach was taken to the Hon'ble Court for confirmation of inheritance. Accordingly, according to the order of the Hon'ble Junior Civil Judge Court, Chevella, if anyone in Defendant Nos.11, 14 to 21, 23 & 24 has any objections regarding this suit, Date: 20/08/2024 at AM. The Court directed them to appear by person/ counsel in the Court of Hon'ble Junior Civil Judge, Chevella at 10:30.

(By the Order of HON'BLE JUNIOR CIVIL JUDGE, CHEVELLA)

**K. LAKSHMI NARAYANA,** BA LL.B, Advocate
Opp: BSNL Office, Near Fire Station, Achampet - 509375, Dist. Nagarkurnool (T.S), Cell: 9440820516, 9912115427


# సమగ్ర శిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



మరణించిన సమగ్ర శిక్షా ఉద్యోగులకు నివాళులర్పిస్తున్న నాయకులు

పరిగి, ఆగస్టు 12: సమగ్ర శిక్షా ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరణ చేపట్టాలని సంఘం నాయకులు శేఖర్, మోహన్‌బాబు, శ్రీశైలం, అనంత విద్యాసాగర్, శ్రీని వాస్‌లు డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగులకు పనిభారం పెరగడం, ఉద్యోగ భద్రత లేకపోవడం వల్ల కుటుంబ పోషణ భారాన్ని మోయలేక పలువురు గుండె పోటుతో మృతిచెందుతున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం పరిగిలో గత నెలలో గుండెపోటుతో మరణించిన సమగ్ర శిక్షా ఉద్యోగుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తక్షణమే బేసిక్ పే అమలు చేయాలని, ఆరోగ్య బీమా రూ.5లక్షలు, జీవిత బీమా రూ. 10 లక్షలు, ఉద్యోగ విరమణ చేసిన వారికి రూ.10లక్షల ప్రయోజనం కల్పించాలన్నారు.

# కేజీబీవీ పాఠశాలలో పాము కలకలం

కులకచర్ల ఆగస్టు 12: కులకచర్ల కేజీబీవీలో పాము రావడంతో విద్యార్థులు భయపడ్డారు. సోమవారం స్థానిక కేజీబీవీలో పాము చొరబడి హల్ చల్ చేసింది. గమనించిన పాఠశాల సిబ్బంది పాములు పట్టే ఆజమ్ కు సమాచారం ఇచ్చారు. అతడు అక్కడకు చేరుకుని పాఠశాల రాళ్లల్లో ఉన్న పామును పట్టుకుని అటవీ ప్రాంతంలో విడిచారు. దాంతో పాఠశాల విద్యార్థులు, అధ్యాపకులు ఊపిరి పీల్చుకున్నారు.

# వికారాబాద్ బంద్ ప్రశాంతం



వికారాబాద్: హిందూ సం ఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ర్యాలీ




బషీరాబాద్ లో సంఘీభావ ర్యాలీ

వికారాబాద్, ఆగస్టు 12: బంగ్లాదేశ్‌లో హిందువుల పై జరుగుతున్న హింసాకాండకు నిరసనగా సేవ్ హిందూస్ ఇన్ బంగ్లాదేశ్ నినాదంతో హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం వికారాబాద్‌లో తలపెట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. హిందూ సంఘాల నాయకులు, పట్టణ ప్రముఖులతో కలిసి వికారాబాద్ శ్రీ రామ మందిరం నుంచి ఎమ్మార్పీ చౌరస్తా, అలంపల్లి చౌరస్తా, బీజేఆర్ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. బీజేఆర్ చౌరస్తాలో టైర్లను కాల్చి నిరసన తెలిపారు. వికారాబాద్ పట్టణ ప్రముఖులు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా దుకాణాలు, విద్యాసంస్థలు బంద్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల ఐక్యవేదిక సభ్యులు మాధవ రెడ్డి, రమేశ్‌కుమార్, నవీన్ కుమార్, చరణ్ రెడ్డి, వికారాబాద్ నియోజకవర్గ బీజేపీ పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**బషీరాబాద్:** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా మండల కేంద్రంలో సోమవారం హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో హిందువులపై విచక్షణ రహితంగా దాడులు జరుగుతున్నాయని, ఆలయాలను ధ్వంసం చేస్తున్నారని పేర్కొన్నారు.


మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్: 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం: 80966 77962